క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ: పట్టణంలోని పలు ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏడీఈ వేణుగోపాలచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. సతీష్‌నగర్, అన్నారీకాలని, డాక్టర్స్‌కాలనీ, గొల్లగూడ ప్రాంతాల్లో రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నందున ఉదయం 6.30 నుంచి 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

స్టేడియం అధ్యక్షుడిగా బొజ్జ సుందర్



నకిరేకల్ : పట్టణంలోని రాజీవ్ గాంధీ మినీ, ఇండోర్ స్టేడియం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రెండోసారి బొజ్జ సుందర్, గౌరవ సలహాదారులుగా నాగులంచ వెంకటేశ్వర్‌రావు, నోముల గోవిందరాజులు, కొండ యాదగిరి, ఉపాధ్యక్షుడిగా సూదిని సుదర్శన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మర్రి రాజారత్నం, కోశాధికారిగా గుడిపాటి రవి, సంయుక్త కార్యదర్శులుగా ఏర్పుల లింగయ్య, కొండ సైదులు ఎన్నికయ్యారు.

ఆర్థికసాయం అందజేత



నగదు అందజేస్తున్న అసోసియేషన్ సభ్యులు

మునుగోడు: మండలంలోని గూడపూర్ గ్రామానికి చెందిన దేశిడి అంజయ్య గౌడ్ ఇటీవల తాటిచెట్టుపై నుంచి పడి మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు కొండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సంస్థ సభ్యులు ఆదివారం రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ బాధితులకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యుడు బల్గూరి వెంకన్న గౌడ్, కేజీకేఎస్ జిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనం వేణు, శంకర్, మేడి పెద్దులు, వేముల శ్రీరంగం, కంభంపాటి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

బహుమతుల పంపిణీ

రామగిరి (నల్లగొండ): పట్టణంలో ఎస్‌పీటీ మార్కెట్ 35 వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం లక్కీ డ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా వస్త్రాలు కొనుగోలు చేసిన వినియోగదారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, డీఎస్పీ శివరాం రెడ్డి, టూ టౌన్ సీఐ రాఘవరావు, ఎస్‌ఐ ఎర్ర సైదులు, ఎస్పీటీ మార్కెట్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ చిలువేరు చంద్రయ్య, ట్రస్టు అధ్యక్షుడు మిర్యాల సోమయ్య, ట్రస్టు ఉపాధ్యక్షుడు రాపోలు శ్రీనివాసులు, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

కనులపండువగా రాములోరి కల్యాణం

నల్లగొండ పట్టణంతోపాటు నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఆదివారం శ్రీరామనవమి వేడుకలను కనుల పండువగా నిర్వహించారు. ఆలయాల్లో శ్రీసీతారాముల కల్యాణాన్ని జరిపించారు. వేడుకల్లో ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



నకిరేకల్ : వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం



నల్లగొండ రామాలయంలో స్వామివారి ఊరేగింపులో పాల్గొన్న భక్తులు



నల్లగొండ : వేడుకల్లో పాల్గొన్న గుమ్మల మోహన్‌రెడ్డి



నల్లగొండ పట్టణంలోని పద్మావతి కాలనీలో..



నల్లగొండ టూటౌన్: భూపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న కమిటీ సభ్యులు



నల్లగొండ పట్టణంలోని అలకాపురి కాలనీలో..



చిట్యాల : కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు



నార్కట్‌పల్లి : తాళిబొట్టు చూపిస్తున్న అర్చకుడు



నల్లగొండ పట్టణంలోని కనకదుర్గ కాలనీలో..



నల్లగొండ మండలం దండెంపల్లిలో..





నల్లగొండ : గంధంవారిగూడెంలోని శామీరి పంచానన దివ్యపీఠంలో సీతారామ కల్యాణ వేడుకలు



నల్లగొండ : పూజలో పాల్గొన్న బీజేపీ నాయకులు



నల్లగొండ : ముషంపల్లి రోడ్డులోని మారుతి మందిరంలో..



నల్లగొండ : రామకోటి స్తూప ఆలయంలో..



కనగల్: కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



నాంపల్లిలో..



శాలిగౌరారం : మాధారంకలాన్‌లో..



చండూరు: వేడుకల్లో పాల్గొన్న భక్తులు



తిప్పర్తి రామాలయంలో..



కట్టంగూర్ : శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో..



రామగిరి(నల్లగొండ): తులసీనగర్‌లో..

నేత్రపర్వంగా సీతారాముల కల్యాణం

రామగిరి(నల్లగొండ): రెండోభద్రాద్రిగా పేరుగాంచిన నల్లగొండ పట్టణంలోని రామగిరి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు కనుల పండువగా జరిగాయి. ఆలయ ఆవరణలోని కల్యాణ మండపంలో కల్యాణ మహోత్సవాన్ని యాగ్నికుడు మాధవన్ వైభవంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులను ఆలయం నుంచి మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా కల్యాణ మండపానికి తీసుకొచ్చారు. ఉదయం 10.30 గంటలకు కల్యాణోత్సవం ప్రారంభమవగా అభిజిత్ లగ్నంలో సీతారామయ్యలకు వేద పండితులు జీలకర్ర బెల్లం పెట్టారు. ఆపై సీతమ్మ మెడలో రామయ్య మాంగళ్యధారణ చేశారు.

పట్టువస్త్రాలు సమర్పించిన కలెక్టర్..

శ్రీరామనవమిని పురస్కరించుకొని రామగిరి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో సీతారాములవారికి కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పించారు. మంగళవాయిద్యాలు మేళతాళాలతో కలెక్టర్ దంపతులు ఇలా త్రిపాఠి, ఐఏఎస్ అధికారి భవేష్ మిశ్రా.. స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ వేడుకల్లో మున్సిపల్ మాజీ చైర్మన్ దంపతులు బుర్రి శ్రీనివాస్‌రెడ్డి దంపతులు, ఆర్డీఓ అశోక్‌రెడ్డి, డీఎస్పీ శివరాంరెడ్డి, ఆలయ ఈఓ జయరామయ్య, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

గంధంవారిగూడెం గ్రామంలో..

నల్లగొండ పట్టణంలోని గంధంవారిగూడెం గ్రామంలో గల శామీరి పంచానన దివ్యపీఠంలో శ్రీసీతారామ కల్యాణం కనులపండువగా జరిగింది. శ్రీమాన్ ఆర్.కె. వేదాంతం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా 2వేల మందికి పైగా భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. విజయవాడకు చెందిన కుమారి నవ్యసువర్ణ నృత్య ప్రదర్శన, శ్వేత భక్తి గీతాలాపనలు అలరించాయి.

ఓగోడులో ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

నకిరేకల్ : మండలంలోని ఓగోడు గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు వారం రోజులపాటు నిర్వహించిన ఎన్ఎస్ఎస్ శిబిరం ఆదివారం ముగిసింది. మహిళలపై అత్యాచారాలు, ఆన్‌లైన్ బెట్టింగ్, అవినీతి, నకిలీ డాక్టర్లు, ఉచిత వైద్యంపై వలంటీర్లు ప్రదర్శించిన నాటికలు అలరించాయి. అనంతరం వలంటీర్లకు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది ఎం. విప్లవ్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ బెల్లి యాదయ్య, ఉద్యానవన అధికారి విద్యాసాగర్, ప్రోగ్రాం అధికారిణి హరిత, అధ్యాపకులు ప్రవీణ్‌రెడ్డి, శ్రీనివాస్, శంకర్, శ్రీను, సతీష్, శివశంకర్, నర్సింహాచారి, ఉపేందర్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ

నకిరేకల్ : వేసవిలో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నల్లగొండ ఆర్డీఓ వై.అశోక్ రెడ్డి అన్నారు. పట్టణంలో జేవీవీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం ఆయన సందర్శించి వేసవి జాగ్రత్తలపై రూపొందించిన ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండలో పని చేయడం వల్ల డీహైడ్రేషన్‌కు గురవుతారని, ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎండలో ఎక్కువ సేపు బయట తిరగకూడదని సూచించారు. కార్యక్రమంలో జేవీవీ రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు కనుకుంట్ల విద్యాసాగర్‌రెడ్డి, వద్దిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



గట్టుప్పల్ : జెండా ఆవిష్కరిస్తున్న దత్తాత్రేయ



కేతేపల్లి మండల కేంద్రంలో..

చిట్యాల: మున్సిపాలిటీ కేంద్రంతోపాటు పెద్దకాపర్తి, గుండ్రాంపల్లి, వనిపాకల, సుంకెనపల్లి గ్రామాల్లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామాల్లో పార్టీ జెండాలను ఎగురవేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు పీక వెంకన్న, పొట్లపల్లి నర్సింహారెడ్డి, చిట్యాల పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్‌గౌడ్, మాస శ్రీనివాస్, చికిలంమెట్ల అశోక్, కన్నెబోయిన మహాలింగం, పల్లె వెంకన్న, బీజేవైఎం జిల్లా కార్యదర్శి పున్న విష్ణు, బీజేవైఎం మండల అధ్యక్షుడు చెన్నోజు సాయికిరణ్‌చారి, బొల్లూరి వెంకటేష్, గణేశ్, ధనుంజయ, సిలివేరు నర్సింహ పాల్గొన్నారు.

కట్టంగూర్ : బీజేపీ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం మండలంలోని మునుకుంట్ల, కట్టంగూర్, అయిటిపాములతోపాటు పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. అయిటిపాములలో బీజేపీ రాష్ట్ర నాయకుడు గోలి ప్రభాకర్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో బీజేపీ మండల అధ్యక్షుడు నీలం నాగరాజు, పబ్బు వెంకన్న, గోలి మహేశ్వరి, నర్సింగు సుధాకర్, బొమ్మగాని నాగరాజు, మధు, పబ్బు వినయ్ ఉన్నారు.

నకిరేకల్ : బీజేపీ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నకిరేకల్‌లో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్స శ్రీనివాస్‌గౌడ్ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో చొగోని నాగయ్య, వనం వేణు, అప్పం అంజయ్య, మైల శ్రీనివాస్, నాగరాజు, గుర్రం చందు, గట్టు శ్రీకాంత్, రవివర్మ, తండు నాగరాజు, సైదులు, కారింగు యాదగిరి, కొండ కాటమయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి: మండల కేంద్రంలో ఆదివారం బీజేపీ 45వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడే పిట్టల వెంకట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు అయితగోని అనిత, సమ్మెట విజయలక్ష్మి, రాచకొండ గోపి, తాడోజు నర్సింహాచారి, జి.కృష్ణ, గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, రాచకొండ శ్రీనివాస్, ఎ.శేఖర్, పద్మ, బొజ్జ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

తిప్పర్తి : బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. గుండా వినయ్ కుమార్, వడ్డె శ్రీనివాస్‌రెడ్డి, గంగాధర్, మహేష్, శివశంకర్, రమేష్, శివ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : బీజేపీ ఆవిర్భావ వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. యువమోర్చా మాజీ కార్యదర్శి పజ్జూరి వెంకట్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు కొరివి శంకర్, మల్లికార్జున్, పాల్వాయి భాస్కర్‌రావు, మునుకుంట్ల గణేశ్, నడింపల్లి శ్రవణ్, మేడబోయిన శ్రీనివాస్, వడ్డెగోని రామలింగయ్య తదితరులు ఉన్నారు.

మునుగోడు: బీజేపీ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని గూడపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనం వేణుకుమార్, వేముల శ్రీరంగం, మేడి పెద్దులు, దేశిడి వెంకన్న, అక్కెనపల్లి సతీష్, నారబోయిన మల్లేష్, దర్శనం అఖిల్, గుండెబోయిన ప్రవీణ్, కొండ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

చండూరు : మండలంలోని బోడంగిపర్తి, చండూరులో బీజేపీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు, పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం, పాశం శ్రీనివాస్‌రెడ్డి, కోమటి వీరేశం, మంచుకొండ రామ్మూర్తి, జిల్లా ఉపాధ్యక్షుడు సోమ నర్సింహ, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ కాసాల జనార్దన్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి నకిరెకంటి లింగస్వామి, బూతరాజు శ్రీహరి పాల్గొన్నారు.

మర్రిగూడ : బీజేపీ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో బూత్ అధ్యక్షుడు వెంకటంపేట శేఖర్ అధ్యక్షతన ఆదివారం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పాత్లావత్ రాజేందర్‌నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి బోయపల్లి రాజుగౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గట్టుప్పల్ : బీజేపీ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని గట్టుప్పల్ మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ సీనియర్ నాయకుడు నామని దత్తాత్రేయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆరు గ్యారంటీల దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో బీజేపీ చేనేత సెల్ జిల్లా కన్వీనర్ వర్కాల శ్రీనివాస్, గంజి రాములు, జెల్ల సూర్యకాంతం, మార్కండేయులు, సూరపల్లి సత్తయ్య, జంగయ్య, ఆంజనేయులు, రాపోలు గోపీనాథ్, యాదయ్య, ప్రవీణ్, శివశంకర్, రాజు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించేది ఎప్పుడో ?

- మునుగోడులో ప్రారంభం కాని కొనుగోలు కేంద్రాలు
- చేసేది లేక తక్కువ ధరకు అమ్ముకుంటున్న రైతులు

మునుగోడు: మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులు పండించిన వరి పంట చేతికి వచ్చినా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. కొందరు రైతులు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఎంపిక చేసిన స్థలాల్లో ధాన్యం రాశులు పోస్తుండగా.. మరి కొంతమంది మాత్రం తక్కువ ధరకు స్థానిక మిలర్లకు అమ్ముకుంటున్నారు.

6200 ఎకరాల్లో వరి సాగు..

మునుగోడు మండల వ్యాప్తంగా 29 గ్రామాల్లో దాదాపు 2500 మంది రైతులు యాసంగి సీజన్‌లో 6200 ఎకరాల్లో వరి పంట సాగు చేశారు. అయితే ఈ ఏడాది భారీగా భూగర్భ జలాలు పడిపోవడంతో దాదాపు 1500 ఎకరాలకుపైగా వరిచేలు ఎండిపోయాయి. మిగిలిన 4700 ఎకరాల్లో సగానికి పైగా పంట చేతికి రావడంతో ఇప్పటికే దాదాపు 500 మందికిపైగా రైతులు వరిచేలు కోయించారు. అందులో కొందరు గ్రామాల్లో ఎంపిక చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యం నిల్వ చేసుకుంటుండగా అధిక శాతం రైతులు స్థానిక రైస్ మిల్లర్లకు తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు.



కల్వలపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఎంపిక చేసిన స్థలంలో పోసిన ధాన్యం రాశులు

తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్న మిలర్లు..

మునుగోడు మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో స్థానిక రైస్ మిల్లు వ్యాపారులకు అవకాశంగా మారింది. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు రూ.2320 ఉండగా రైస్ మిల్లు వ్యాపారులు మాత్రం క్వింటాలుకు రూ.1900 నుంచి రూ.1950 వరకు మాత్రమే చెల్లిస్తున్నారు. దీంతో రైతులు ఒక్కో క్వింటాలుకు రూ.400 నుంచి రూ.420 వరకు నష్టపోతున్నారు. సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ధాన్యానికి మద్దతు ధర లభించేలా చొరవ చూపాలని రైతులు కోరుతున్నారు.

రెండు రోజుల్లో ప్రారంభిస్తాం

> రెండు రోజుల్లో మండలవ్యాప్తంగా ఎంపికచేసిన 15 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తాం. అప్పటివరకు రైతులు గ్రామాల్లో ఎంపిక చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని స్థలాల్లో ధాన్యం రాశులు పోసుకుని ధాన్యం ఆరబెట్టుకోవాలి. ఏ ఒక్క రైతు కూడా మద్దతు ధర కంటే తక్కువకు అమ్ముకోవద్దు, ప్రభుత్వం ఏర్పాటు చేసే కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలి.
>
> – పద్మజ, ఏఓ, మునుగోడు

బీటీ రణదివేకు ఘన నివాళి



నల్లగొండ టౌన్: రణదివేకు నివాళులర్పిస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్: కార్మికుల హక్కుల కోసం పోరాడిన యోధుడు బీటీ రణదివే అని వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి నారి ఐలయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం రణదివే 35వ వర్ధంతి సందర్భంగా దొడ్డి కొమరయ్య భవన్‌లో రణదివే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీటీ రణదివే జీవితాంతం కార్మిక హక్కుల కోసం పోరాడాడని అన్నారు. కార్యక్రమంలో బాణాల పరిపూర్ణచారి, ఎం.వి.ఎన్ ట్రస్టు ఆర్గనైజర్ పుచ్చకాయల నర్సిరెడ్డి, మల్లం మహేష్, పోలె సత్యనారాయణ, కొండ వెంకన్న, బొల్లు రవీందర్, వినోద్‌కుమార్, ఎల్లేష్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మర్రిగూడ : కార్మిక ఉద్యమ వ్యవస్థాపకుడు బీటీ.రణదివే సేవలు ఎనలేనివని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. ఆదివారం రణదివే 35వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మండల కేంద్రంలో యాదయ్య పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో నక్క నరసింహ, ఊరిపక్క లింగయ్య, కొట్టం యాదయ్య, వంపు ముత్తమ్మ, గ్యార దుర్గమ్మ, ఏరుకొండ రాఘవేంద్ర, కృష్ణయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

కట్టంగూర్ : వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోలి ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని అయిటిపాముల గ్రామంలో దివ్యాంగుల నుంచి దరఖాస్తులు సేకరించి మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నీలం నాగరాజు, పబ్బు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

గోశాల ప్రారంభం



గోశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

మునుగోడు: మండలంలోని చీకటిమామిడి గ్రామ రామాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన గోశాలను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, మాజీ సర్పంచ్‌లు జాల వెంకన్నయాదవ్, లింగయ్యయాదవ్, సైదులు, విజయందర్‌రెడ్డి, యాదయ్యగౌడ్, లింగస్వామి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ సత్యంకు సన్మానం

నల్లగొండ టౌన్: ఎమ్మెల్సీగా ఇటీవల ఎన్నికైన సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యంను ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో బార్ అసోసియేషన్ ప్రతినిధులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మల్లేపల్లి ఆదిరెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి, కోశాధికారి బరిగెల నగేష్, న్యాయవాదులు గుర్రం వెంకట్‌రెడ్డి, జెనిగల రాములు, జెనిగల రవికుమార్, పూసల ఐలయ్య, సంపత్, వెంకటేష్ పాల్గొన్నారు.